

ఎల్ఐజీలో బీజేపీ నాయకుడు రాంభూపాల్‌రెడ్డికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

# కేసీఆర్‌తోనే అభివృద్ధి

- ప్రతిపక్షాలను నమ్ముకుంటే మోసపోతాం
- పటాన్‌చెరు అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పెరిగిన వలసలు

రామచంద్రాపురం, నవంబర్ 2 : కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజీకి చెందిన బీజేపీ నాయకుడు రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేండ్లలో పటాన్‌చెరు నియోజకవర్గంలో రూ.9వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు కన్పిస్తుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత మాటలు నమ్మితే గోసపడుతామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పానగేశ్, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, నేతలు ఆదర్శ్‌రెడ్డి, నర్సింహ, గోవింద్, ఐలేశ్, పాపయ్యయాదవ్, యాదగిరిరెడ్డి, అజీమ్, సోహైల్, రవిగౌడ్, యాదయ్య పాల్గొన్నారు.

# బీజేపీలో అసమ్మతి సెగలు

- టికెట్ దక్కని నాయకుల ఆగ్రహం
- రెబెల్‌గా పోటీ చేసేందుకు సన్నాహాలు

సంగారెడ్డి, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : బీజేపీలో టికెట్ల చిచ్చు రాజకున్నది. బీజేపీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థుల రెండో జాబితాను గురువారం ప్రకటించింది. సంగారెడ్డి జిల్లాలో అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. అందోలు స్థానానికి రామచంద్ర రాజనర్సింహ, నారాయణఖేడ్ స్థానానికి సంగప్ప, అందోలు స్థానానికి బాబూమోహన్‌కు ప్రకటించింది. మూడు నియోజకవర్గాల నుంచి టికెట్ ఆశించిన నాయకులు తమకు అవకాశం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టికెట్ దక్కని నేతలు బీజేపీ అధిష్టానం నిర్ణయాన్ని ధిక్కరిస్తూ సొంత కేడర్‌తో సమావేశాలు నిర్వహిస్తూ రెబెల్‌గా పోటీ చేయడానికి సన్నద్ధం అవుతున్నారు. మూడు నియోజకవర్గాల నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగేందుకు సమాయత్తం అవుతున్నారు.

అందోలు నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్, మాజీ జడ్పీచైర్మన్ బాలయ్య పోటీ పడ్డారు. బాబూమోహన్ అధిష్టానం పట్టించుకోవటంలేదని, పోటీకి దూరంగా ఉంటానని ఇటీవలే ప్రకటించారు. అయితే అధిష్టానం టికెట్ ప్రకటించటంతో ఎన్నికలలో నిలవాలని బాబూమోహన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. బాబూమోహన్ ఎన్నికలకు దూరంగా ఉంటానని ప్రకటించడంతో తనకు టికెట్ ఖాయమని బాలయ్య భావించారు. కాగా, బాబూమోహన్‌కు టికెట్ దక్కడం తో రెబెల్‌గా పోటీ చేయలా? లేదా పార్టీ వీడాలా? అనే దానిపై రెండు రోజుల్లో బాలయ్య నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నది. జహీరాబాద్ నియోజకవర్గంలో రామచంద్ర రాజనర్సింహ, ఢిల్లీ వసంత్, సుధీర్‌కుమార్ టికెట్ ఆశించారు. మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ తమ్ముడు రామచంద్ర రాజనర్సింహకు టికెట్ దక్కింది. దీంతో ఢిల్లీ వసంత్, సుధీర్‌కుమార్ సైతం బీజేపీని వీడే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

నారాయణఖేడ్ నియోజవర్గంలో సంగప్పకు బీజేపీ అధిష్టానం టికెట్ కేటాయించడంపై సొంత పార్టీ నేతల్లో అసంతృప్తి వ్యక్తం అవుతున్నది. నారాయణఖేడ్ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు విజయపాల్‌రెడ్డి, సంగప్పతోపాటు సంగ్రాం మహరాజ్ ఆశించారు. అయితే, బీజేపీ అధిష్టానం సంగప్పకు టికెట్ కేటాయించటంతో విజయపాల్‌రెడ్డి, సంగ్రాం మహరాజ్ అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. విజయపాల్‌రెడ్డి టికెట్ ఇవ్వకపోవటంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. విజయపాల్‌రెడ్డి తన అనుచరులతో గురువారం రాత్రి సమావేశం అయ్యారు. పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విజయపాల్‌రెడ్డి శుక్రవారం తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ శ్రేణులతో ఎమ్మెల్యే క్రాంతికిరణ్



వట్‌పల్లిలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణులకు బీఆర్ఎస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

# బీఆర్ఎస్‌లో చేరికల జాతర

- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు
- బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- గులాబీ గూటిలో చేరిన కాంగ్రెస్ నాయకులు
- అల్లాదుర్గం, వట్‌పల్లి మండలాలకు చెందిన 45 మంది బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల చేరిక



రామాయంపేట : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట/ వట్‌పల్లి/ కొల్చారం, నవంబర్ 2: తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని తన స్వగృహంలో రామాయంపేట మండలంలోని ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు గోపి శ్రీనివాస్, కార్యదర్శి శాలిపేట లక్ష్మణ్‌తోపాటు మరో 20మంది కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు బిల్లం శామిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిజమైన కార్యకర్తకు స్థానం లేదన్నారు. సీఎం కేసీఆర్‌ను చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు బిల్లం శామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు మండలాధ్యక్షుడు నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ మానుగల్ల రామకిష్టయ్య, పంబాల శ్రీనివాస్, తుడుం పోలు, ప్రసాద్, గోపిరాజు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

★ అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. వట్‌పల్లి మండలకేంద్రంలో గురువారం బీజేపీ సీనియర్ నాయకులు, అల్లాదుర్గం మండలానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎన్నికల ఇన్‌చార్జి ఫరూఖ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు కరపత్రాలకే పరిమితం అవుతయన్నారు. ప్రజలు కాంగ్రెస్ హామీలను నమ్మే పరిస్థితులో లేరన్నారు. అభివృద్ధి కంటికి కనిస్తున్నదని, కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు హెచ్చరించారు.

## కారెక్కిన పైతర సర్పంచ్ సంతోష

★ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో యాభై మంది చేరిక


కొల్చారం మండలంలోని కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కొల్చారం మండలంలోని కొంగోడు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేయడానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి వచ్చారు. వీరి సమక్షంలో పైతర సర్పంచ్ వెల్మకన్నె సంతోష, ఎల్లేశం దంపతులతో పాటు యాభై మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌వై నాయకుడు రవితేజరెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో వార్డు సభ్యుడు జుంజు రత్నయ్య, రంగంపేట సొసైటీ డైరెక్టర్ బట్ట జీవయ్య, మాజీ వార్డు సభ్యుడు తాటి మల్లేశం, నాయకులు కుమ్మరి భూమయ్య, తాటి మల్లేశం, కుసంగి రాజు, జాజుల శంకర్, పుట్టి కృష్ణ, వెల్మకన్నె విజయ్, శాంతి కుమార్, శ్రీను, మణయ్య, ఎర్ర రత్నయ్య, బంగులింటి దుర్గయ్య, జాజుల అశోక్, శివమ్మోల సంతు, ఈటెల పద్మయ్య, కొండ నర్సింహులు, బీరప్ప, ఎర్ర మల్లేశం, ఆరట్ల సురేశ్, కంటి నాగులు, జాజుల యేసయ్య, మల్లంపేట లచ్చయ్య, పుర్ర ప్రభాకర్, కంటె యాదయ్య తదితరులు ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కార్యకర్తలు

కొల్చారం మండలకేంద్రానికి చెందిన చౌరిగారి భాస్కర్ (బీజేపీ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి), చక్రధర్‌గౌడ్(నర్సాపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి), ఖలీల్ తదితరులు సునీతారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



కొల్చారం : మదన్‌రెడ్డి, సునీతారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్ సంతోష, ఎల్లేశం



కొల్చారం : బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు భాస్కర్, చక్రధర్‌గౌడ్, ఖలీల్ తదితరులు

# కార్యకర్తలే బలం.. బలగం

- ఆశీర్వదించండి.. ప్రజా సేవకుడిగా పనిచేస్తా
- సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

సంగారెడ్డి, నవంబర్ 2 : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల అండదండలతోనే తనకు బలం.. బలగం పెరిగిందని, ఎన్నికల్లో తనను గెలిపిస్తే సేవకుడిగా పనిచేసి రుణం తీర్చుకుంటానని సంగారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్ సమక్షంలో జిల్లా గ్రాడ్యుయేట్స్ సంఘం అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్ ఆధ్వర్యంలో నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సంగారెడ్డి మండలం కలబ్‌గూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చక్రపాణి ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీఆర్ఎస్ చేరడం సంతోషంగా ఉందన్నారు. అభ్యర్థులు మీరే.. గెలిచేది మీరే.. పట్టుదలతో పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ కృష్ణాగౌడ్, నాయకులు మందుల వరలక్ష్మి, మోహన్‌రెడ్డి, ఆత్మకూర్ నగేష్, విజయేందర్‌రెడ్డి, కాసాల రాంరెడ్డి, మనోహర్‌గౌడ్, వీరార్జున్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన గ్రాడ్యుయేట్స్ సంఘం నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు